**మోదీ పాలనలోనే దళితుల అభ్యున్నతి**

హక్కులకు ప్రాధాన్యత ఇస్తూ..మనుషుల అవసరాలకు పెద్దపీట వేస్తూ.. ప్రజాభిప్రాయానికి విలువ ఇచ్చిన పాలకులు ప్రజల మనసుల్లో చిరకాలం నిలిచిపోతారు. రాజకీయాల్లో విలువలు పాటించి అలా చరిత్రలో నిలిచిపోయినవారు భారతదేశంలోనే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది ఉన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల మనోభిష్టానికి వ్యతిరేకంగా ఏ పాలకుడూ మనుగడ సాగించాలని చూసినా అది కొంతకాలం సాగుతుందేమో కానీ...శాశ్వతమైతే కాదు. ప్రజా వ్యతిరేక పాలన సాగించిన ఎందరో పాలకులను చరిత్ర పుటల్లోనే కాదు.. చివరికి రాజకీయ యవనికపైనే లేకుండా చేసిన ఘనత మన ప్రజలది.

ఉద్యమ నేపథ్యం కలిగిన పార్టీ.. అధికారంలోకి వచ్చిన తెలంగాణలో హక్కుల కోసం గళమెత్తితే గొంతు నొక్కుతున్న పరిస్థితి ఉంది. ప్రశ్నిస్తే బేడీలు వేసి బందీఖానాలో ఖైదీ చేస్తున్న వింత దోరణి ఉంది. అసలీ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా..? లేదా ..? అన్నట్లు ఈ సర్కార్ నియంతృత్వ పాలన కొనసాగిస్తుంది . తెలంగాణ వస్తే మన బతుకులు బాగు పడతాయని గంపెడాశతో అన్ని వర్గాల ప్రజలు ఉద్యమంలో పాల్గొని, అనేక మంది ప్రాణత్యాగాలు చేశారు. కానీ ప్రాణత్యాగాలు చేసిన అమరులకు త్యాగాలే మిగిలాయి తప్పా.. వారి కుటుంబాలకు ఒరిగిందేమీ లేదు. ముఖ్యంగా దళితుల హక్కులను కాలరాయడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఓ ఆకు ఎక్కువే చదివిందని చెప్పవచ్చు. తెలంగాణకు మొదటి ముఖ్యమంతి దళితుడే అని ఎన్నికలకు ముందు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేసిన గులాబీ పార్టీ బాస్ కేసీఆర్.. తీరా పార్టీ అధిక స్థానాలు సాధించిన తర్వాత తానే గద్దెనెక్కి దళితులకు మొదటి మోసం రుచి చూపించారు. తానిచ్చిన మాట నిలబెట్టుకోక పోగా... సొంత రాష్ట్రంలో మొట్టమొదటి ఉపముఖ్యమంత్రి పదవిని దళిత నేతకు ఇచ్చినట్లే ఇచ్చి.. ఉన్న పళంగా ఆ పదవి నుంచి తొలగించారు. తొలగిస్తే తొలగించారు కానీ.. అసలు ఎందుకు తొలగించారో మాత్రం ఇప్పటికీ చిదంబర రహస్యంగానే ఉంచారు. మొత్తం దళిత సమజాన్ని అవమాన పరిచే విధంగా ఉపముఖ్యమంత్రి పదవి నుంచి రాజయ్యను తొలగించి దళితులకు తీవ్ర అన్యాయం చేశారు.

దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర సమితి అధికారం చేపట్టిన తొలి రోజుల్లోనే సమగ్ర కుటుంబ సర్వే చేయించి కొన్ని లక్షల దళిత కుటుంబాలకు భూమి లేదని తేల్చారు. కానీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ అంశాన్ని అటకెక్కించారు. ప్రతి ఏటా 10వేల ఎకరాల భూమిని పంపిణీ చేస్తామన్న కేసీఆర్ ఈ నాలుగేళ్లలో కేవలం 9 వేల ఎకరాలను మాత్రమే పంపిణీ చేసి దళితులను దగా చేశారు.

ప్రాథమిక అవసరంలో ముఖ్యమైన గూడు గురించి లక్షల మంది దళితులు ఏళ్లతరబడిగా ప్రభుత్వాలకు మొర పెట్టుకుంటూనే ఉన్నారు. వేల దళిత కుటుంబాలు పూరిళ్లలో, వీధి పక్కన నివాసాలు ఏర్పరచుకుని.. ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ..చలికి వణుకుతూ..దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారు. తెలంగాణ వస్తే అయినా తలదాచుకోవడానికి కాస్త నీడ దొరక్కపోదా..అని వేలాది మంది దళితులు ఉద్యమంలో ప్రత్యేక పాత్ర పోషించి.. రాష్ట్ర సాధనలో పాలుపంచుకున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని వాగ్ధానం చేయడంతో.. తమకూ ఇళ్లు రాకపోతాయా.. అని దళితులు వేయి కళ్లతో ఎదురు చూశారు. కానీ ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు పూర్తి కావొస్తుంది. కానీ.. ఇంతవరకు దళితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మాత్రం రాలేదు.

రాష్ట్రంలో దళిత సంఘాలు ఉద్యమించి 2013లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం వచ్చేలా చేశారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అవుతున్నా.. ఈ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ నిధులను దుర్వినియోగం కాకుండా చర్యలు చేపట్టింది లేదు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం ఖర్చు చేయాల్సి ఉన్నా...అలా చేయడం లేదు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి ఆయా వర్గాలకు తీరని అన్యాయం జరిగిందని చట్టసభలో ఎత్తి చూపినా.. ఈ సర్కార్‌కు మాత్రం కనువిప్పు కలగలేదు.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల దుర్వినియోగంపై.. అవకాశం ఉన్నప్పుడల్లా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నా.. పరిస్థితి మాత్రం చెవిటి వాడి ముందు శంకం ఊదినట్లుగానే తయారయింది. రాజ్యాంగ హక్కుగా వచ్చిన చట్టాన్ని ఈ పాలకులు .. పాలకుల భిక్షగా మార్చారంటే పరిస్థితి ఎలా తయారయిందో అర్థం చేసుకోవచ్చు. ఎన్నికల మ్యానిఫెస్టోలో రూ.50 వేల కోట్లు ఎస్సీ

సంక్షేమానికి, బడ్జెట్‌లో కేటాయించి,  ఖర్చు పెడతామని చెప్పి నిధులను పక్కదారి పట్టించారు. ఈ నాలుగేళ్ల కాలంలో దళితులకు చెందిన రూ.17 వేల కోట్ల నిధులను దారి మళ్లించి టీఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు అన్యాయం చేసింది.
తెలంగాణలో దళితులపై దాడులు, అత్యాచారాలు రోజురోజుకూ పెరుగుతున్నా.. ఈ సర్కార్ మాత్రం మొద్దు నిద్ర నటిస్తోంది. దళితులపై దాడులు, అత్యాచారాలు తెలంగాణలో పెచ్చ రిల్లిపోయాయని స్వయంగా నేషనల్ క్రైమ్ బ్యూరోనే వెల్లడించింది.
దళితులపై దాడులు, అత్యాచారాల పట్ల శాసనసభలో వార్షిక నివేదికపైనా చర్చ జరగవలసి ఉన్నా... కానీ ప్రభుత్వం మాత్రం రాజ్యాంగ విరుద్ధంగా చర్చను నిరాకిరించింది. ఈ నాలుగేళ్లలో ప్రభుత్వ లెక్కల ప్రకారం 7,194 కేసులు నమోదైతే, ఇందులో 2,469 కేసులు పెండింగ్‌లో ఉండగా, 1,475 కేసుల్ని నమోదు చేసినా.. అవి కూడా విచారణకు నోచుకోకుండా మూసివేశారు. కేవలం 3,250 కేసులను కోర్టులో విచారణకు పెట్టగా, 1,883 కేసులను కొట్టివేశారు. ఇంత చేసినా ఈ కేసుల్లో చివరికి శిక్షపడింది మాత్రం కేవలం 164 నిందితులకే.  ఈ గణాంకాల ప్రకారం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి సుస్పష్టం. దళితులపై జరిగే అత్యాచారాల పట్ల సంబంధిత అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగానే కేసులు నిర్వీర్యమవుతున్న పరిస్థితి ఉంది. అలాంటి అధికారులపైనా ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం, 1989 ప్రకారం చర్యలు తీసుకోవాలని చట్టం నిర్దేశిస్తున్నది. కానీ టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వారి పైన తీసుకున్న చర్యలు మృగ్యం.
శతాబ్దాల పాటు సాంఘిక విస్మరణకు, వివక్షతకు గురైన వర్గాలకు అదనపు చేయూతనిచ్చి సామాజిక స్రవంతిలో వారిని సమాన భాగస్వాములను చేయుటకు రిజర్వేషన్ల కల్పన రాజ్యాంగ లక్ష్యం. కానీ రిజర్వేషన్ల అమలు విధానం రాష్ట్రంలో లోపభూయిష్టంగా ఉంది. రిజర్వేషన్లను అమలు చేస్తామన్న మాటలే తప్పా, అమలు చేసిన దాఖలాలు లేవు. ఉద్యమం సందర్భంగా కేసీఆర్ ఇంటికో ఉద్యోగం కల్పిస్తామన్నారు. కాంట్రాక్టు ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామని చెప్పారు. ఉద్యోగాల నియామకాలు జరిగితే ఎస్సీ, ఎస్టీలకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు లభించి ఉండేవి. కానీ అవన్నీ నీటి మూటలుగానే మిగిలిపోయాయి. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన

తర్వాత 40 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ చేశారు. దీంతో ప్రభుత్వ సంస్థల్లో అనేక బ్యాక్‌లాగ్ పోస్టుల ఖాళీలు ఏర్పడ్డాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వం నియామకాల భర్తీని గాలికి వదిలేసింది. ఫలితంగా ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులకు రావాల్సిన ఉద్యోగాలు రాక, తీవ్ర నిరాశ, నిస్పృహలకు గురవుతున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం కంటితుడుపు చర్యగా ఉద్యోగాలను భర్తీ చేసి ఎస్సీ, ఎస్టీలకు తీరని అన్యాయం చేసింది.

టీఆర్ఎస్ ప్రభుత్వం కొలువు దీరిన తొలినాళ్లలోనే.. దళితులపై దాడులు జరిగాయి. ఇసుక మాఫియా ఆగడాలపై ప్రశ్నించిన నేరేళ్ల దళిత యువకులపై స్వయంగా పోలీసులే థర్డ్ డిగ్రీ ప్ర యోగించి..వారిని కుళ్లబొడిశారు.ఇదెక్కడి అన్యాయం అన్నందుకు వారిని జైల్లో పెట్టి అమానుషంగా వ్యవహరించారు. చివరికి ఎస్సీ కమిషన్ సందర్శించి పరిస్థితిపై విచారణ జరిపి బాధ్యులైన పోలీసులపై చర్యలకు సిఫారసు చేసిందంటే.. ఈ సర్కార్‌లో దళితుల హక్కులకు ఉన్న రక్షణలు ఎలాంటివో చెప్పకనే చెప్పవచ్చు.

ఎస్సీ వర్గీకరణ అంశంలోనూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ద్వంద్వనీతిని అవలంభిస్తోంది. వర్గీకరణపై కేసీఆర్ ప్రభుత్వం  కేంద్రంపై నెపం వేసి.. దళిత సమాజాన్ని పూర్తిగా తప్పుదోవ పట్టిస్తోంది. దళితులు ఉద్యమ బాట పట్టిన సందర్భంలో తప్ప.. అసలు వర్గీకరణ ఊసే ఎత్తని టీఆర్ఎస్ ప్ర భుత్వం.. కేవలం దళితుల ఓట్ల కోసం.. వారిని ప్రలోభపెట్టడం కోసం మాత్రమే వర్గీకరణ జపాన్ని ఆలపిస్తోంది. ఎస్సీ వర్గీకరణకు ఎలాంటి చర్యలకు ఉపక్రమించకుండానే..అదిగో బూచీ.. ఇదిగో పేచీ అంటూ.. కాలయాపన చేయడం దళితుల పట్ల టీఆర్ఎస్ ప్రభుత్వానికి ఉన్న చిన్నచూపు స్పష్టంగా కనిపిస్తుంది. దళితులను కేవలం ఓటర్లుగానే పరిగణిస్తూ.. ఏనాడూ మానవీయ కోణంలో చూడలేని గత ప్రభుత్వాలతో పాటు.. నేడు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం సైతం. వారిని ప్రలోభాలకు గురిచేస్తుంది తప్పా.. నిజంగా దళితుల ప్రయోజనాల పట్ల చిత్త శుద్ధిని మాత్రం చూపించక పోవడం దారుణం.
గతంలో పాలించిన కాంగ్రెస్‌కు కూడా దళితులను ఆదుకుందామన్న సోయి గానీ, వారికి స ముచిత స్థానాన్ని కల్పిద్దామన్న స్పృహ గానీ లేకపోవడం శోచనీయం. అంబేద్కర్ వారసులమ

ని చెబుతున్న కాంగ్రెస్ నాయకులది అంబేద్కర్‌ను రెండు సార్లు ఓడించిన చరిత్ర. అంబేద్కర్ విగ్రహాన్ని పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో ఏర్పాటు చేయకుండా అడ్డుకోవడంతో పాటు అంబేద్కర్ కు భారతరత్న ఇవ్వకుండా కాంగ్రెస్ చేసిన కుట్రలు అన్నీ ఇన్నీ కావు. జనతా పార్టీ దళితుడైన బాబూ జగ్జీవన్‌రామ్‌ను ప్రధాని అభ్యర్థిగా బరిలో దించితే..ఆయన్ను ఓడించిన పార్టీ కాంగ్రెస్ . ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ... ఓట్ల కోసం దళితుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్న తీరును యావత్‌ప్రజానీకం గమనిస్తూనే ఉంది.

దళిత జాతి ఔన్నతికి విశేషంగా కృషి చేసిన డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జీవితానికి సంబంధించిన ఘట్టాలను విశ్వవ్యాప్తం చేయడానికి మోదీ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుంది. మహోన్నత ఆదర్శమూర్తి అంబేద్కర్ గౌరవాన్ని ఇనుమడింపజేసేలా.. కేంద్రం చేపట్టిన పంచతీర్థ కార్యక్రమంలో భాగంగా... రూ. 185 కోట్ల వ్యయంతో న్యూఢిల్లీలోని జనపథ్‌లో డా. అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. రూ. 95 కోట్ల వ్యయంతో న్యూఢిల్లీలోని 26 అలీపూర్‌లో చేపట్టిన డా.బీ.ఆర్.అంబేద్కర్ నేషనల్ మెమోరియల్ ఇప్పటికే పూర్తి కావొచ్చింది. పంచతీర్థ్ కార్యక్రమంలో భాగంగా మధ్యప్రదేశ్‌లో ని మౌ గ్రామంలో అంబేద్కర్ జన్మభూమి, లండన్ మెమోరియల్, నాగ్‌పూర్ దీక్షభూమి వంటి కార్యక్రమాలు మోదీ ప్రభుత్వం చేపట్టింది. వాజ్‌పాయి ప్రధానిగా ఉన్నప్పుడు చేసిన ప్రతిపాదన ప్రకారం.. మోదీ ప్రభుత్వం ఇప్పుడు అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రాన్ని పూర్తి చేసి దళిత సమాజానికి అంకితం చేసింది. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తూ ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తోంది. దళిత సమాజం సంక్షేమం కోసం మోదీ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు దేశవ్యాప్తంగా అలరిస్తున్నాయి. దళితున్ని రాష్ట్రపతి చేసిన ఘనత మోదీ ప్రభుత్వానిది. దళితుడిని పార్టీ అధ్యక్షుడిని చేసిన ఘనత కూడా బిజెపిది. అలాగే దళిత సమాజ ఆరాధ్యదైవం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితంతో ముడిపడి ఉన్న పలు ప్రాంతాలను మోదీ ప్రభుత్వం విశేషంగా అభివృద్ధి పరిచింది. అంబేద్కర్ జన్మస్థలం మౌ, చదివిన ప్రాంతం లండన్, అలాగే ఢిల్లీ వంటి ఐదు ప్రాంతాలను స్ఫూర్తి

కేంద్రాలుగా, పర్యాటక కేంద్రాలుగా మోదీ ప్రభుత్వం తీర్చిదిద్దింది. అంబేద్కర్‌ను అత్యున్నతంగా గౌరవించుకునేందుకు మోదీ ప్రభుత్వం తీసుకున్న పంచతీర్థ కార్యక్రమం జాతీ యావత్తు గర్వించదగ్గదనే చెప్పవచ్చు. మహోన్నత ఆదర్శమూర్తి అంబేద్కర్ గౌరవాన్ని ఇనుమడింపజేసేలా.. కేంద్రం చేపట్టిన ఈ పంచతీర్థ కార్యక్రమంలో భాగంగా... రూ. 185 కోట్ల వ్యయంతో న్యూఢిల్లీలోని జనపథ్‌లో డా.బీఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. రూ. 95 కోట్ల వ్యయంతో న్యూఢిల్లీలోని 26 అలీపూర్‌లో చేపట్టిన డా.బీ.ఆర్.అంబేద్కర్ నేషనల్ మెమోరియల్ ఇప్పటికే పూర్తికావొచ్చింది. పంచతీర్థ్ కార్యక్రమంలో భాగంగా మధ్యప్రదేశ్‌లోని మౌ గ్రామంలో అంబేద్కర్ జన్మభూమి, లండన్ మెమోరియల్, నాగ్‌పూర్ దీక్షభూమి వంటి కార్యక్రమాలు చేపట్టింది.

ఎస్సీ, ఎస్టీ మహిళలకు, యువతకు ముద్రా యోజన పథకం ద్వారా ఉపాధి అవకాశాలు క ల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం మోదీ ప్రభుత్వం. అలాగే స్టార్టప్, స్టాండప్ పథకాల ద్వారా ఎస్సీ యువతను పారిశ్రామికంగా తీర్చిదిద్దుతున్నది కూడా బిజెపి ప్రభుత్వమే. దళితులను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడం కోసం 10 లక్షల నుంచి కోటి రూపాయల వరకు రుణాలిచ్చి ఉపాధి మార్గాన్ని చూపించింది మోదీ ప్రభుత్వమే. ఈ నాలుగేళ్లలో దేశవ్యాప్తంగా 45 వేల మంది దళితులను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేసిన ఘనత మోదీ ప్రభుత్వానికి దక్కుతుంది. అలాగే ముద్రా యోజన పథకం ద్వారా దాదాపు 79 శాతం దళితులు ఇప్పటికే ల బ్ధి పొందారు కూడా. దళిత జాతి అభ్యున్నతికి, దళితుల వికాసానికి మొదటి నుంచి పెద్దపీట వేస్తూ.. వారినీ దేశాభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్న మోదీ ప్రభుత్వం.. రాబోవు రోజుల్లో కూడా దళితుల అభివృద్ధికి మరెన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

మునుపెన్నడూ లేని విధంగా... అటు కాంగ్రెస్.. ఇటు టీఆర్ఎస్ లు దళితుల జపం చేస్తూ.. మరోసారి వారి ఓట్లకు గాళం వేసే ప్రయత్నం చేస్తున్నాయి. ఇప్పటి నుంచే ఓట్ల వల విసురుతూ.. వారిని శరామామూలు గానే ఓటర్లుగానే చూస్తున్నారు..తప్పా మానవతా దృక్ప థంతో ఏనాడు వారిని ఆదరించింది లేదు. దళితులను అభివృద్ధి చేసింది తామంటే

తామంటూ...గొంతు చించుకుంటున్నాయి. నిజంగా వారు దళిత సమాజాన్ని అభ్యున్నతి దిశగా నడిపించినట్లయితే, వారి సంక్షేమం కోసం పకడ్బందీగా చర్యలు తీసుకున్నట్లయితే.. దళితులు ఇంకా సామాజికంగా, ఆర్థికంగా, ఉద్యోగపరంగా ఎందుకు వెనకబడి ఉన్నారు..? అదేవిధంగా... తరచుగా వారిపై దాడులు, అత్యాచారాలు, ఆకృత్యాలు ఎందుకు జరుగుతున్నాయో  స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. అడుగడుగునా దళతుల పట్ల అణచివేత వైఖరిని అవలంభిస్తున్న.. టీఆర్ఎస్ సర్కార్‌ను ప్రజాకోర్టులో దోషిగా నిలబెట్టేందుకే.. బిజెపి దళిత అదాలత్‌లను నిర్వహిస్తూ వస్తోంది.

ముఖ్యంగా దళిత సమాజ అభ్యున్నతి కోసం తక్షణమే ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉంది. అర్హులైన వారందిరనీ భూమి కొనుగోలు పథకం కిందికి తీసుకురావాలి. ఎస్సీలకు ఇచ్చిన అసైన్డ్ భూములపై వారికి యాజమాన్య హక్కులతో పాటు సేద్యపు నీటి సౌకర్యం కల్పించాలి. ఇళ్లులేని దళితులకు రెండు పడకల ఇళ్లను నిర్మించి, ఇవ్వాల్సిన అవసరం ఎంతో ఉంది. ఎస్సీల కోసం రూ. 50 వేల కోట్ల సబ్ ప్లాన్ నిదులను నిర్ణీత కాలపరిమితిలోనే ఆయా వర్గాల సంక్షేమానికి ఖర్చు చేయాల్సిన అవసరం ఉంది. సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించిన అధికారులను చట్టపరిధిలోకి తెచ్చి, కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉంది. నేరేళ్ల ఘటనతో సంబంధం ఉన్న దోషులపై కఠిన చర్యలు తీసుకుని, బాధితులకు తగిన న్యాయం చేయాలి. ఎస్సీల ఉద్యోగ రిజర్వేషన్ల అమలు తీరుపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. స్పెషల్ డ్రైవ్ కింద ఖాళీగా ఉన్న అన్ని బ్యాక్‌లాగ్ పోస్టులను గుర్తించి... తక్షణమే ప్రత్యేక రిక్రూట్‌మెంట్ల ద్వారా వాటిని భర్తీ చేయాలి. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులను ఖచ్చితంగా అమలు చేయాలి.

దళిత సమాజం ఆరాధ్య దైవం.. భారత రాజ్యాంగ నిర్మాత ఆశించిన ఆశయాలకు అనుగుణంగా కేంద్రంలో మోదీ పరిపాలన కొనసాగుతోంది. ప్రజాస్వామ్య సూత్రానికి మూలమైన.. అట్టడుగు వర్గాల వారికి.. సమాజంలో చీకటి బతుకులు అనుభవిస్తూ..కనీస సౌకర్యాలకు..స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలకు ప్రాధాన్యత ఇస్తూ.. రాజ్యాంగం సూచించిన బాటలో నడుస్తున్న ఏకైక ప్రభుత్వం

ఇప్పుడున్న మోదీ ప్రభుత్వమే. రాజ్యాంగ ఫలాలు అట్టడుగు వర్గాలకు అందిననాడే.. తాను ర చించిన రాజ్యాంగ స్ఫూర్తి ఫల ప్రదం అవుతుందని ప్రవసించిన డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్.. వాక్కులను తూచా తప్పకుండా అనుసరిస్తూ... మానవీయ కోణంలో పరిపాలన కొన సాగిస్తున్న నరేంద్రమోదీ.. యావత్ ప్రపంచానికే ఆదర్శనీయం. రాజ్యాంగ మార్గనిర్దేశనంలో.. ప్రజాస్వామ్య భావాలను ఇనుమడింప చేయడంలో మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు యావత్ ప్రజాస్వామ్య ప్రభుత్వాలలకూ ఓ దివిటీయే అని చెప్పక తప్పదు. నోట్ల రద్దు, జీఎస్టీ వంటి సాహసోతపేతమైన నిర్ణయాలు తీసుకోవడంలోనూ.. పేదల బతుకులు మారాలన్న దృఢ సంకల్పం.. మనం కాకపోతే.. ఇంకెవరూ మార్చలేరన్న ఆశయం ఇమిడి ఉందనేది అక్షర స త్యం.

అంబేద్కర్ ఆశయ సాధనలో.. ఆయన చూపిన రాజ్యాంగ బద్ధ మార్గంలో మోదీ వేస్తున్న అడుగులు.. ఇలాగే కొనసాగుతాయని స్పష్టం చేస్తూ... అంబేద్కర్ మహోన్నత స్ఫూర్తితో..మోదీ ప్రభుత్వం ప్రపంచానికి దేదీప్యమానంలా వెలుగులు ప్రసరింపచేయడంలో.. ముందుంటుందని ఆశిస్తూ... !

డాక్టర్ కె లక్ష్మన్,

ఎమ్మెల్యే, ముషిరాబాద్,

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ.